ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 100 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజిలు : 08, వెల రూ. 1/- సోమవారం - 11 - మే - 2026

## భారత్‌ను లొంగదీసే శక్తి ఈ ప్రపంచంలో లేదు అణు పరీక్షలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- ★1998 పోక్రాన్ అణు పరీక్షలను గుర్తుచేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు
- ★సోమనాథ్ ఆలయ 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని
- ★బుజ్జగింపు రాజకీయాల పై ప్రతిపక్షాలను విమర్శించిన మోదీ
- ★సోమనాథ్ పునరుద్ధరణ భారత సాంస్కృతిక స్వేచ్ఛకు ప్రతీక అని వెల్లడి




న్యూఢిల్లీ: భారత్‌ను తలవంచేలా చేసే శక్తి ప్రపంచంలో ఏదీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 1998లో పోక్రాన్‌లో జరిపిన అణు పరీక్షలను గుర్తుచేస్తూ, భారత సంకల్పం ఎంత దృఢమైనదో ప్రపంచానికి ఆనాడే తెలిసొచ్చిందనిఅన్నారు. సోమవారం గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో జరిగిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్' వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1998 మే 11న భారత శాస్త్రవేత్తలు పోక్రాన్‌లో అణు పరీక్షలు జరిపి

## ఇది జాతీయ టాస్క్... ప్రతి ఒక్కరూ స్వీకరించాలి సీఐఐ సదస్సులో చంద్రబాబు

- ❖ప్రధాని మోదీ ఇచ్చిన 8 సూత్రాల జాతీయ మిషన్‌ను వివరించిన చంద్రబాబు
- ❖మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ధీమా
- ❖ప్రకృతి సేద్యం ద్వారా ఎరువుల దిగుమతి తగ్గించవచ్చని సూచన
- ❖ఏపీలో 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నామని వెల్లడి
- ❖దేశం, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని స్పష్టీకరణ




అమరావతి: దేశ స్వయం సమృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచిన 8 అంశాల జాతీయ మిషన్‌ను ప్రతిఒక్కరూ స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగిన సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని ప్రతిపాదించిన 8 సూత్రాలను కూలంకషంగా వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు బంగారం కొనుగోళ్లను కొంతకాలం వాయిదా వేయాలని ప్రధాని పిలుపునిచ్చినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, అదే సమయంలో ప్రతి ఇల్లు, పరిశ్రమ, పొలం ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని సూచించారు. యుద్ధానంతర పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో తలెత్తిన ఇబ్బందులను అధిగమించేందుకు ప్రజా రవాణా వినియోగాన్ని పెంచడం కీలకమన్నారు. దేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నందున, 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానాన్ని ప్రోత్సహించాలని ప్రధాని సూచించినట్లు తెలిపారు.

## బండి సంజయ్ కుమారుడిపై కేసు.. స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

- ●బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
- ●ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని వ్యాఖ్య
- ●బండి సంజయ్ కుటుంబ ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్న బీజేపీ చీఫ్




### కేటీఆర్ పై నమోదైన కేసు గురించి రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..!





- ★ఫార్ములా–ఈ రేస్ నిధుల మళ్లింపు క్షసులో కేటీఆర్ పై నమోదైన కేసు
- ★దర్యాప్తులో తాము జోక్యం చేసుకోబోమన్న కేటీఆర్
- ★విచారణలో తేలిన నిజాల ఆధారంగా చర్యలు ఉంటాయని వ్యాఖ్య

### నేడు అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్




- ➤పామిడిలో ఒక వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరుకానున్న జగన్
- ➤అనంతరం తాడేపల్లికి బయల్దేరనున్న వైసీపీ అధినేత
- ➤జగన్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్న వైసీపీ శ్రేణులు

### ఏపీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్.. గుంటూరు మిర్చికి గ్లోబల్ మార్కెట్: మంత్రి లోకేశ్




- ▶▶సింగపూర్‌తో ఏపీ వాణిజ్య బంధంపై మంత్రి లోకేశ్ చర్చలు
- ▶▶విశాఖ లేదా కృష్ణపట్నం పోర్టులతో డిజిటల్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదన
- ▶▶గుంటూరు మిర్చి ఎగుమతులకు సీఐసీ ప్లాట్‌ఫాం ద్వారా సహకారం
- ▶▶ఏపీ-సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్ ఏర్పాటుకు సూచన

అమరావతి: ఏపీ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. సోమవారం ఆయన సింగపూర్ కమాడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో గ్లోరియా వూతో సమావేశమై రాష్ట్ర ఎగుమతులను ప్రోత్సహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం లేదా కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

# అందుకే మోదీ బంగారాన్ని కొనొద్దన్నారు

- ●పాలనలో ప్రధాని మోదీ వైఫల్యం వల్లే
- ●దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు
- ●విదేశాంగ విధానంలో విఫలమయ్యారు




హైదరాబాద్: బంగారం కొనొద్దని, విమానాల్లో ప్రయాణించొద్దని చెప్పడం ప్రధాని మోదీ వైఫల్యాన??ని సూచిస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో సభ నిర్వహించిన మోదీ దేశ ప్రజలకు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో దీనిపై స్పందించారు. "విదేశాంగ విధానంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వ అసమర్థ విధానాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఇది బాధ్యతారాహిత్యమైనది. రాహుల్ గాంధీ మొదటి నుంచి అదే చెబుతున్నారు. ప్రతిపక్షాల సూచనలను తీసుకోవాలి.. అఖిలపక్షాలను పిలిచి మాట్లాడాలి. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారు. యూరియాను కేంద్రం ఇవ్వాలి.. రాష్ట్ర ప్రభుత్వం పంచాలి" అని విమర్శించారు.

2029లో జమిలి ఎన్నికలు

కేరళలో 3 సీట్లు ,తమిళనాడులో 2 సీట్లు మాత్రమే బీజేపీ గెలుచుకుందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. "ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారు.

### చంద్రబాబు ఇంటి పక్కన ఎవరూ నివసించకూడదని ఇలా చేస్తున్నారా?: పేర్ని నాని




చంద్రబాబు ఇంటి సమీపంలోని స్థలాన్ని గ్రీన్ బెల్ట్ గా ప్రకటించారన్న పేర్ని నాని

రెసిడెన్షియల్ ఏరియాగా ఉన్న ఆ ప్రాంతం అకస్మాత్తుగా గ్రీన్ బెల్ట్‌గా ఎలా మారుతుందని ప్రశ్న

అమరావతిని అవినీతికి కేంద్రంగా మార్చేశారని విమర్శ

### భారత్‌కు ఇరాన్ మంత్రి..! ఇంధన కొరత వేళ మనకెన్ని లాభాలంటే?




న్యూఢిల్లీ: ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి మే 14-15 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యే అవకాశమున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం, భౌగోళిక-రాజకీయ ప్రాధాన్యం పెరిగిన సమయంలో ఆయన పర్యటన జరుగుతుంది.

### రూ. లక్ష కోట్ల నష్టం, పెట్రోలు పొదుపు మోదీ విజ్ఞప్తిలోని మర్మం ఇదేనా?




న్యూఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ , కార్ పూలింగ్‌ను ఉపయోగించాలని కోరడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఇంధన దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు , దేశీయంగా ఇంధనాన్ని పొదుపు చేయాలని ప్రధాని మోదీ కోరారు. పశ్చిమాసియాలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో

### మమతా వారసత్వాన్ని కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం




కోల్‌కతా: సాధారణంగా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారితే.. గత పాలన తాలూకు ఆనవాళ్లు చెరిపేయడం, లేదంటే ఆ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేర్లు మార్చి క్రెడిట్ కొట్టేసి తామే చేశామని చెప్పుకునే ఈ రోజుల్లో పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మాజీ సీఎం మమతా బెనర్జీ తన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.

VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


## మమతా వారసత్వాన్ని కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

మాజీ సీఎం మమతా బెనర్జీ తన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. దీదీ ప్రభుత్వం 2021లో మహిళా సాధికారత పథకం లక్ష్మీర్ బండార్ అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం కింద అర్హులైన 25 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు నెలకు రూ.1200, సాధారణ వర్గాలకు రూ.1000 ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసేవారు. ఇటీవల ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి బీజేపీ అధికారంలోకి రాగా.. ఆ రాష్ట్రానికి తొమ్మదవ సీఎంగా సువేందు ప్రమాణ స్వీకారం చేపట్టారు. పాలనలో తనదైన మార్క్‌తో నిర్ణయాలు తీసుకుంటున్నారు. సోమవారం పశ్చిమ బెంగాల్ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆరు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో లక్ష్మీర్ బండార్ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. గత టీఎంసీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ అమలు చేసిన లక్ష్మీర్ బండార్‌లాంటి సంక్షేమ పథకాల్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు.దీంతో పాటు ఎన్నికల్ని సజావుగా నిర్వహించిన ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రాణాలు కోల్పోయిన ఓ బీజేపీ కార్యకర్తకు నివాళులర్పించారు.

## బండి సంజయ్ కుమారుడిపై కేసు.. స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

హైదరాబాద్: కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీ అంశం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో బండి సంజయ్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలని అన్నారు.

మోదీ పర్యటనకు అసాధారణ స్పందన

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు అసాధారణ స్పందన వచ్చిందని రామచందర్ రావు అన్నారు. మోదీ పర్యటనతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో స్పష్టమైన ప్రకంపనలు వచ్చాయని అన్నారు. ఈ సభ విజయవంతం కావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. వైద్యులు, నర్సులు, న్యాయవాదులు, యువత, మహిళలు, వివిధ రంగాల నిపుణులు, హైదరాబాద్ నలుమూలల నుంచి బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ సభలో అపారమైన ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన అశేష జనసమూహం, అక్కడ వెల్లివిరిసిన ఉత్సాహం, మోదీ నాయకత్వంపై, అలాగే 'వికసిత తెలంగాణ - వికసిత భారతదేశం' అనే దార్శనికతపై ప్రజలలో పెరుగుతున్న అచంచలమైన విశ్వాసానికి సజీవ నిదర్శనంగా నిలిచిందని రామచందర్ రావు అన్నారు.

## భారత్‌ను లొంగదీసే శక్తి ఈ ప్రపంచంలో లేదు అణు పరీక్షలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

1998 మే 11న భారత శాస్త్రవేత్తలు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు జరిపి దేశ సత్తాను ప్రపంచానికి చాటారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆ పరీక్షల తర్వాత ప్రపంచ దేశాలు మనపై అనేక ఆంక్షలు విధించి, ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చూశాయని అన్నారు. అయినప్పటికీ భారత్ వెనక్కి తగ్గలేదని, మే 13న మరోసారి పరీక్షలు జరిపి తన రాజకీయ సంకల్పాన్ని నిరూపించుకుందని వివరించారు. "మనం వేరే మట్టితో తయారైన వాళ్ళం" అంటూ ఆనాటి ధైర్యాన్ని కొనియాడారు. సోమనాథ్ ఆలయం గురించి మాట్లాడుతూ.. 75 ఏళ్ల క్రితం జరిగిన ఆలయ పునరుద్ధరణ కేవలం ఒక సాధారణ కార్యక్రమం కాదని, అది భారత సాంస్కృతిక స్వేచ్ఛా ప్రకటన అని మోదీ అభివర్ణించారు. చరిత్రలో ఎన్నోసార్లు ఆలయాన్ని ధ్వంసం చేసినా, ప్రతిసారీ పునర్నిర్మించామని, ఇది భారత విశ్వాసానికి ఉన్న బలమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత సోమనాథ్ ఆలయ నిర్మాణంలోనూ బుజ్జగింపు రాజకీయాలు జరిగాయని, సర్దార్ పటేల్ వంటి వారి ప్రయత్నాలను నెహ్రూ వ్యతిరేకించారని విమర్శించారు. ఇదే తరహా రాజకీయాలు అయోధ్య రామమందిర నిర్మాణం విషయంలోనూ కొనసాగాయని అన్నారు. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవ్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆలయంలో విశేష మహా పూజ, కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హెలికాప్టర్ల ద్వారా ఆలయ గోపురంపై పూలవర్షం కురిపించారు.

## కేటీఆర్ పై నమోదైన కేసు గురించి రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫార్ములా-ఈ రేస్ నిధుల మళ్లింపు కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కేసులో ప్రభుత్వం ఎవరిపై వ్యక్తిగత కక్షతో వ్యవహరించడం లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ కోసం గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా సుమారు రూ. 55 కోట్ల నిధులను (విదేశీ కరెన్సీలో) హెచ్ఎండీఏ నుంచి మళ్లించారనే ఆరోపణలపై ఇప్పటికే ఏసీబీ సుమారు 250 పేజీలకు పైగా ఉన్న చార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. ఆయనతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ (ఏ2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి.ఎల్.ఎన్ రెడ్డి (ఏ3)లను కూడా నిందితులుగా చేర్చారు. ఈ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... దర్యాప్తులో తాము జోక్యం చేసుకోబోమని వెల్లడించారు. ఎవరిని అరెస్ట్ చేయాలి లేదా ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది పూర్తిగా దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాల పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. విచారణలో తేలిన నిజాల ఆధారంగా, కేసు తీవ్రతను బట్టి మాత్రమే చర్యలు ఉంటాయని, అనవసరంగా ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన చెప్పారు. చట్టపరమైన నిబంధనల ప్రకారమే విచారణ కొనసాగుతుందని ఆయన వివరించారు. మరోవైపు, ఈ చార్జిషీట్‌పై కేటీఆర్ స్పందిస్తూ... ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని కొట్టిపారేశారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచడం కోసమే తాము రేసును నిర్వహించామని, ఇందులో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని ఆయన వాదిస్తున్నారు.

## నేడు అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్



అమరావతి: వైసీపీ అధినేత జగన్ నేడు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. యూరప్ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత ఆయన చేపడుతున్న మొదటి జిల్లా పర్యటన ఇదే కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నేడు మధ్యాహ్నం ఆయన అనంతపురం జిల్లాలోని పామిడికి చేరుకుంటారు. ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర, వైసీపీ నేత పామిడి వీరా కుమార్తె, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్‌పర్సన్ లిఖితల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరుకానున్నారు. గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడిలో నిర్వహించనున్న ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను జగన్ ఆశీర్వదించనున్నారు. జగన్ రాకను పురస్కరించుకుని పామిడిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పార్టీ కీలక నేతలందరూ ఈ వేడుకకు తరలివచ్చే అవకాశం ఉంది. భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తాడేపల్లికి బయల్దేరుతారు.

## చంద్రబాబు ఇంటి పక్కన ఎవరూ నివసించకూడదని ఇలా చేస్తున్నారా?: పేర్ని నాని




అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన విమర్శలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ముఖ్యంగా అమరావతి రాజధాని ప్రాంతంలో చంద్రబాబు నిర్మించుకుంటున్న నివాసం మరియు అక్కడ జరుగుతున్న ప్లాట్ల కేటాయింపులపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిని నిర్మించుకుంటున్న సంగతి తెలిసిందే. ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి అవుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కడుతున్న ఇంటి సమీపంలో సుమారు 3800 గజాల భూమిని 'గ్రీన్ బెల్ట్'గా ప్రకటించడంపై పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో రెసిడెన్షియల్ ఏరియాగా ఉన్న ఆ ప్రాంతం అకస్మాత్తుగా గ్రీన్ బెల్ట్‌గా ఎలా మారుతుందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటి పక్కన ఇతరులెవరూ నివసించకూడదనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారా అని నిలదీశారు. సాధారణ రైతులకు ఇవ్వని ప్రాధాన్యత చంద్రబాబు బినామీలకు మాత్రం అమరావతిలో దక్కుతోందని ఆరోపించారు. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి కీలక భవనాల మధ్యలోనే చంద్రబాబుకు ప్లాటు ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ నివాసాన్ని ఏ రకమైన 'ప్యాలెస్' అని పిలవాలని ఎద్దేవా చేశారు. రాజధానిని అవినీతికి కేంద్రంగా మార్చేశారని విమర్శిస్తూ, రైతులకు చెందాల్సిన న్యాయం కేవలం కొందరికే పరిమితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంలో పారదర్శకత లేదని, కేవలం సొంత ప్రయోజనాల కోసమే నిర్ణయాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.

## భారత్‌కు ఇరాన్ మంత్రి..! ఇంధన కొరత వేళ మనకెన్ని లాభాలంటే?

మొదటి పేజి తరువాయి



అమెరికా-ఇరాన్ యుద్ధం, భౌగోళిక-రాజకీయ ప్రాధాన్యం పెరిగిన సమయంలో ఆయన పర్యటన జరుగుతుంది. బ్రిక్స్ వేదికలో భారత్-ఇరాన్ మధ్య పెరుగుతున్న అనుబంధానికి దీన్ని సంకేతంగా భావిస్తున్నారు. ఇరాన్ 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలతో కలిసి బ్రిక్స్‌లో చేరింది. ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెం ఘరీబాబాదీ కూడా ఈ వారం జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశమున్నట్లు ఇరానియన్ వర్గాలను ఉటంకిస్తూ గతంలో కథనాలు వచ్చాయి. భారత్ ఈ ఏడాది జనవరి 1న అధికారికంగా బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది. బ్రెజిల్ నుంచి ఈ బాధ్యతలు భారత్ తీసుకుంది. 2012, 2016, 2021 తర్వాత భారత్ బ్రిక్స్‌కు నాలుగోసారి అధ్యక్షత వహిస్తోంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్రోవ్ కూడా బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారని రష్యా విదేశాంగ శాఖ ఏప్రిల్ 29న తెలిపింది. మే 14-15 తేదీల్లో లావ్రోవ్ భారత్‌లో పర్యటిస్తారని విదేశాంగ శాఖ ఎక్స్‌లో వెల్లడించింది. టాస్ వార్తా సంస్థ కథనం ప్రకారం.. ప్రస్తుత అంతర్జాతీయ అంశాలు, ప్రపంచ పాలన బలోపేతం వంటి అవకాశాలపై చర్చలకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మారియా జఖరోవా తెలిపారు. "మే 14-15 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే పూర్తి స్థాయి బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్రోవ్ హాజరవుతారు" అని ఆమె చెప్పారు. భారత్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశం, ప్రస్తుత అంతర్జాతీయ అంశాలు, ప్రపంచ పాలన బలోపేత అవకాశాలపై చర్చలకు కీలక వేదికగా నిలుస్తుందని టాస్, జఖరోవాను ఉటంకిస్తూ తెలిపింది. ముఖ్యంగా ప్రపంచ మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాల అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొంది. "ఈ ఏడాది సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న 18వ బ్రిక్స్ సదస్సు సన్నాహకాలలో వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతంపై ప్రత్యేక దృష్టి ఉంటుంది" అని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా, బ్రిక్స్ మధ్యప్రాచ్యం-ఉత్తర ఆఫ్రికా ఉప విదేశాంగ మంత్రులు, ప్రత్యేక ప్రతినిధుల సమావేశం ఏప్రిల్ 23-24 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది. ప్రస్తుత ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, భారత్, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్య దేశాలుగా ఉన్నాయి. ప్రపంచ, ప్రాంతీయ ప్రాధాన్య అంశాలు, రాజకీయ-ఆర్థిక పాలన అంశాలపై సంప్రదింపులు, సహకారానికి ఇది కీలక వేదికగా ఉంది. 2026 బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్ "బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైనబిలిటీ" అనే అంశాన్ని మార్గదర్శకంగా తీసుకుంది. 2025లో రియో డీ జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని ప్రస్తావించిన ప్రజాకేంద్ర, మానవతా ప్రథమ విధానాన్ని ఇది ప్రతిబింబిస్తోంది.

భారత్‌కు ఇది ఎందుకు కీలకం?

ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష దేశంగా ఉన్న భారత్.. సభ్య దేశాల భిన్న అభిప్రాయాల మధ్య సమతుల్యత పాటించే అవకాశం ఉంది. సున్నితమైన భౌగోళిక-రాజకీయ అంశాలపై విభేదాలు తలెత్తకుండా చూడాల్సిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా పశ్చిమ ఆసియా అంశాలపై సభ్య దేశాల మధ్య గతంలో ఏకాభిప్రాయం కుదరని సందర్భాలు ఉన్నాయి. ఇరాన్‌తో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహా గల్ఫ్ భాగస్వామ్య దేశాలతో కూడా భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. దీంతో బ్రిక్స్‌లో ఏకాభిప్రాయం సాధించడం దౌత్యపరంగా సున్నిత అంశంగా మారింది. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ అబుదాబీ పర్యటనకు వెళ్లే అవకాశముంది. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరా అంతరాయాలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో అరాఫ్చు పర్యటన సానుకూల ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఇరాన్, భారత్ నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తున్న??నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌తో కూడా ఇరాన్ పలుమార్లు చర్చలు జరిపింది. గల్ఫ్ ఉద్రిక్తతల్లో ఏ సైనిక కూటమికీ మద్దతుగా నిలవకుండా భారత్ దౌత్య సంబంధాలను కొనసాగిస్తోంది. ప్రాంతీయ స్థిరత్వం, ఇంధన సరఫరా భద్రతపై భారత్ ప్రధాన దృష్టి పెట్టింది.

## రూ. లక్ష కోట్ల నష్టం, పెట్రోలు పొదుపు మోదీ విజ్ఞప్తిలోని మర్మం ఇదేనా?

మొదటి పేజి తరువాయి




పశ్చిమాసియాలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇంధన ధరల పెంపు అనివార్యంగా కనిపిస్తోంది. అందుకేనా ప్రధాని నరేంద్ర మోదీ పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని పౌరులకు చేసిన విజ్ఞప్తి చేశారా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇంధన ధరల పెంపు అనివార్యంగా కనిపిస్తోంది.అందుకేనా ప్రధాని నరేంద్ర మోదీ పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని పౌరులకు చేసిన విజ్ఞప్తి చేశారా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఆర్థిక, పెట్రోలియం మంత్రిత్వ శాఖలు , ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓఎంసీలు) మధ్య చర్చలు కొనసాగుతున్నందున, ప్రపంచ ముడి చమురు పోకడలు, ద్రవ్యోల్బణం, ఆర్థిక ఒత్తిళ్లు, ఇంధన ధరలను సమతుల్యం చేయడంలో ప్రభుత్వ వైఖరి ఉండబోతోంది అంటున్నారు విశ్లేషకులు. అమెరికా-ఇరాన్ ప్రతిష్టంభన మధ్య ముడి చమురు ధరలు పెరగడంతో, చాలాకాలంగా వాయిదా పడుతున్న ఇంధన ధరల పెంపునకు ఇక నాంది పలకవచ్చని అంచనా. ముఖ్యంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినప్పటికీ, వినియోగదారులపై భారం పడకుండా చమురు సంస్థలు తక్కువ ధరకే ఇంధనాన్ని విక్రయిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు రోజుకు సుమారు రూ. 1,000 కోట్ల వరకు నష్టం వాటిల్లుతోందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు.ఈ త్రైమాసికంలో రూ. 2 లక్షల కోట్ల వరకు వసూళ్లలో లోటు ఉంటుందని, సుమారు రూ. 1 లక్ష కోట్ల నష్టాలు నమోదవుతాయని అంచనా వేయడంతో ఓఎంసీ (చమురు కంపెనీ)లపై ఒత్తిడి పెరుగుతోందని, పౌరులకు మోదీ విజ్ఞప్తి చేసిన కొన్ని గంటల తర్వాత మే 10న పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఒక లింక్డ్ఇన్ పోస్ట్‌లో రాశారు.ప్రతిరోజూ రిటైల్ స్టేషన్లకు వచ్చే 6 కోట్ల మందికి పైగా వినియోగదారులకు భారం పడకుండా చూసుకోగలిగామన్నారు.. అంతేకాకుండా, మోదీ ప్రభుత్వం రిటైల్ ఇంధనంపై ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం వల్ల ఒక నెలలో రూ. 14,000 కోట్ల ఆదాయ నష్టాలను చవిచూసిందని మంత్రి పేర్కొన్నారు. మరోవైపు యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ఫిబ్రవరిలో 69.01 డాలర్లుగా ఉన్న రిఫైనరీలు చమురును దిగుమతి చేసుకునే సగటు ధర, మే నెలలో 104.68 డాలర్లకు పెరిగిందని పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ డేటా వెల్లడించింది. చమురు సంస్థలు ఈ త్రైమాసికంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల మేర అండర్-రికవరీలను (నష్టాలను) ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రస్తుతమున్న ధరలతో చమురు విక్రయాలు ఆర్థికంగా భారమని, కాబట్టి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం తప్పనిసరి అని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం దాదాపు 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు (స్ట్రాటజిక్ మరియు కమర్షియల్) ఉన్నాయి. డిమాండ్‌ను తగ్గించడం ద్వారా ఈ సంక్షోభాన్ని అధిగమించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫిబ్రవరిలో బ్యారెల్ ముడి చమురు ధర 69.01 డాలర్లు ఉండగా, మే నెల నాటికి అది 104.68 డాలర్లకు చేరుకుంది. యుద్ధ ఉద్రిక్తతల సమయంలో ఇది ఒకానొక దశలో 120 డాలర్లస్థాయిని కూడా దాటేసింది. ముఖ్యంగా ఫిబ్రవరి 28 నుండి హోర్ముజ్ జలసంధి మూతపడటంతో చమురు దిగుమతులు భారత్‌కు సవాలుగా మారిపోయింది.

## పీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్.. గుంటూరు మిర్చికి గ్లోబల్ మార్కెట్: మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి



ముఖ్యంగా సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం లేదా కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "సీఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ఫార్మాస్యూటికల్ రంగాల్లో వాణిజ్య అనుసంధానం కోసం సీఐసీ సహకారం ఆశిస్తున్నాం. సీఐసీకి చెందిన బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి కాగిత రహిత వాణిజ్యం, సరుకు రవాణాలో పారదర్శకత తీసుకురావచ్చు. దీని కోసం ఏపీలోని ఓడరేవుకు, సింగపూర్‌కు మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలి" అని కోరారు.

గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్

కోవిడ్ మహమ్మారికి ముందు సీఐసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి చైనాకు మిర్చి ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని, అయితే సంస్థాగత మద్దతు కొరవడటంతో ఆగిపోయిందని లోకేష్ గుర్తుచేశారు. "ఆ వాణిజ్య కారిడార్‌ను పునరుద్ధరించడం ద్వారా గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్‌ను అందించవచ్చు. ఇందుకు సీఐసీ తమ ప్లాట్‌ఫాం ద్వారా సహకరించాలి. రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ) నాణ్యమైన సరుకును గ్రేడింగ్ చేసి సరఫరా చేస్తాయి. కొనుగోలుదారులతో అనుసంధానం, వాణిజ్య ఫైనాన్సింగ్ వంటి విషయాల్లో సీఐసీ తోడ్పాటు అందించాలి. ముందుగా మిర్చి ఎగుమతులపై పైలట్ ప్రాజెక్టు ప్రారంభిద్దాం" అని లోకేశ్ సూచించారు. ఇందుకోసం సీఐసీ తన చైనా కొనుగోలుదారుల నెట్‌వర్క్‌ను, ఫైనాన్స్ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయాలని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశానికి సూచన

మిర్చితో పాటు ఏపీ నుంచి ఎగుమతికి అనువైన ఇతర సరుకులను గుర్తించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. "ఏపీలోని ఎగుమతిదారులు, సీఐసీ, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, ఎస్‌జీఎక్స్‌లను ఒకచోట చేర్చి 'ఏపీ--సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్' సమావేశాన్ని నిర్వహించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓడరేవుల ఆధారిత పారిశ్రామికీకరణపై దృష్టి సారించిందని, తద్వారా రాష్ట్ర ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, మిర్చి ఎగుమతుల్లో 40-45 శాతం వాటా కలిగి ఉందని వివరించారు.

ప్రతిపాదనలు పరిశీలిస్తామన్న సీఐసీ సీఈవో

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై సీఐసీ సీఈవో గ్లోరియా ఊ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులు, అమ్మకందారులు, లాజిస్టిక్స్ ప్రొవైడర్లను అనుసంధానించే ఒక డిజిటల్ బీ2బీ మార్కెట్‌ప్లేస్ అని ఆమె వివరించారు. బ్లాక్‌చెయిన్ ఆధారిత భద్రత, ఒకే క్లిక్‌తో కస్టమ్స్ క్లియరెన్స్, సప్లై చైన్ ఫైనాన్స్ వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని గ్లోరియా వూ హామీ ఇచ్చారు.

## ఇది జాతీయ టాస్క్... ప్రతి ఒక్కరూ స్వీకరించాలి సీఐఐ సదస్సులో చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




దేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నందున, 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానాన్ని ప్రోత్సహించాలని ప్రధాని సూచించినట్లు తెలిపారు. వీటన్నింటి ద్వారా 'గ్రేటర్ సెల్ఫ్ రిలయన్స్' (సంపూర్ణ స్వావలంబన) సాధించడం సాధ్యమవుతుందని, ఇందులో భాగంగా ప్రకృతి సేద్యం కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకృతి సేద్యం వల్ల ఎరువుల దిగుమతి తగ్గి దేశం స్వయం సమృద్ధి సాధిస్తుందని అన్నారు. మొత్తమ్మీద ఇది ఒక జాతీయ టాస్క్ అని, దీన్ని అందరూ కలిసికట్టుగా సాధించాలని ఆయన కోరారు.

మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామి

దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ లభించారని చంద్రబాబు ప్రశంసించారు. సంస్కరణల వాది అయిన మోదీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయని, ఇది అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన పశ్చిమ బెంగాల్, గత కొంతకాలంగా అభివృద్ధి ఆలోచనలే లేకుండా వెనుకబడిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. 1990లలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఎన్నో అవకాశాలు కల్పించాయని, టెలికాం, విద్యుత్, రహదారుల రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ఆ సంస్కరణల్లో తాను కూడా భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు.

ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

ప్రధాని ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 'ప్రోజ్యూమర్' (ఉత్పత్తిదారు-వినియోగదారు) విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. మైక్రో గ్రిడ్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా నష్టాలను తగ్గిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నారని, దీని ద్వారా భూసారాన్ని పెంచుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నామని వివరించారు. ప్రతీ సవాలు ఒక అవకాశాన్ని సృష్టిస్తుందని, భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరని (అన్‌స్టాపబుల్), త్వరలోనే దేశం ఒక గ్లోబల్ జెయింట్‌గా మారుతుందని చంద్రబాబు అన్నారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని ఆయన స్పష్టం చేశారు.

## అందుకే మోదీ బంగారాన్ని కొనొద్దన్నారు

మొదటి పేజి తరువాయి



పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్ ను ప్రయోగిస్తున్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీకి డిపాజిట్ రాలేదు.. మున్సిపాలిటీల్లో బీజేపీ పరిస్థితి ఏమిటి? జమిలి ఎన్నికలు 2029లో పెట్టడానికి ఆస్కారం ఉంది. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదు. అతి పెద్ద పార్టీని ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించాలి. గవర్నర్ చెప్పిన తేదీన బలనిరూపణ చేయించుకుంటే సరిపోతుంది. బండి సంజయ్ కొడుకు అంశంపైన డీజీపీ, ఇతర అధికారులతో సమీక్ష చేశాను. విచారణ ప్రారంభమైంది.. పోలీసులు చర్యలు తీసుకుంటారు. బీఆర్ఎస్ వాళ్లు కోరుకున్నట్లు క్షణాల మీద జరగదు. బాధితులను కలిసి స్టేట్ మెంట్ తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. మైనర్ బాలిక కు సంబంధించిన అంశంలో అంతా భాధ్యతాయుతంగా ఉండాలి. తుమ్మడి హట్టి పైన ఇప్పటికే మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశాం. మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించేలా చూడాలని ప్రధాని మోదీకి నేను లేఖ రాశాను. తెలంగాణకు కేంద్రం నుంచి ఆశించిన మేరకు సహకారం లేదు. రీజనల్ రింగ్ రోడ్డు నార్త్ పార్ట్ , కాకాతీయ మెగా టెక్స్ టైల్స్, ఎయిర్ పోర్టులు క్లియర్, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ కోసం ఏడీబీ నిధులు, నేషనల్ హై వేలు వచ్చాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇవి ముందుకు సాగలేదు. మేం వచ్చాక క్లియర్ చేయిస్తున్నాం. మెట్రో, సదరన్ పార్టు రీజనల్ రింగ్ రోడ్డు ఇలా కొన్ని పెండింగ్ లో ఉన్నాయి. సింగిల్ విండో విధానం తీసుకువచ్చి పరిష్కరించమని ప్రధానిని కోరాం. అధికారిక కార్యక్రమంలో రాజకీయాలు లేవు. రాజకీయ అంశాలకు తావు లేదు. నేను, మోదీ ప్రస్తావించింది అభివృద్ధిని మాత్రమే. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ఆయన చెప్పారు" అని తెలిపారు. తమ ఇద్దరి మధ్య జరిగిన ప్రస్తావన అభివృద్ధికి చెందినది మాత్రమేనని.. అందులో రాజకీయాలకు తావులేదని చెప??పారు.

## బండి సంజయ్ కుమారుడి కేసు.. నీరుగారే ప్రయత్నం జరుగుతోందా?



హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు నీరుగారే ప్రయత్నం జరుగుతోందా? విచారణ కోసం సిట్ ఏర్పాటు చేయడం కేసును నీరుగార్చడమేనా? అంటే అవునని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బండి భగీరథ్ కేసుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యానిస్తూ..'సిట్ అంటేనే కేసును నీరుగార్చడం' అని అన్నారు. బండి భగీరథ్ వ్యవహారంలో కేసు పెట్టి నాలుగు రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 10 సిట్‌లు ఏర్పాటు చేశారని, కానీ ఏ సిట్ కూడా ఇప్పటివరకు నివేదిక ఇవ్వలేదని హరీష్ రావు ఆరోపించారు. సిట్ వేసి లీకులు ఇవ్వడం రేవంత్‌కు అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు.

## జె.వి.వి ఆధ్వర్యంలో వేసవి వినోద కార్యక్రమాలు



జన విజ్ఞాన : వేదిక ఆధ్వర్యంలో వేసవి వినోద కార్యక్రమాలు 13-5-26 తారీకు ( బుధవారం) 5వ తరగతి నుండి పదవ తరగతి పిల్లల వరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్ డ్రాయింగ్ ఓరిగామి కార్యక్రమాలు సులభముగా మ్యాథ్స్ చేయు విధానం చెప్పబడును. కావున పదవ తరగతి లోపు విద్యార్థిని, విద్యార్థులు జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ వద్దకు బుధవారం ఉదయం 8-00 గంటలకు రావలసినదిగా కోరుచున్నాము. కావున ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవలసినదిగా కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రామమోహన్, చెంచు నారాయణ, పురుషోత్తం రావు,సుబ్బారావు, ఆనంద్, శ్రీనివాసాచారి, పసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహానాడుకు పిలుపునిచ్చిన ఆవుల వాసు



**విడవలూరు మే 11 విజ్ఞాన్ రిపోర్టర్ కిరణ్ కుమార్. :** విడవలూరు మండలం రామతీర్థం రామచంద్రపురం గ్రామంలో టిడిపి నాయకులు అందరూ కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ క్రమంలో ఆవుల వాసు మీడియాతో మాట్లాడుతూ... మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు మన తీర ప్రాంత ప్రజలందరినీ మహానాడుకు ఆహ్వానించడం జరిగిందని ప్రతి ఒక్కరు వారి వారి సొంత ఇంటి పండగలగా అందరూ కలిసికట్టుగా హాజరు కావాలని టిడిపి నాయకుడు ఆవుల వాసు రమతీర్థం రామచంద్రపురం ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ మహానాడు గురించి అందరికీ క్షుణ్ణంగా తెలియపరచి రాబోవు మహానాడు పసుపు పండగ గురించి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ మహానాడు గురించి ప్రజలకు సమాచారం తెలిపారు.

### అబ్దుల్ అజీజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఇంతీయాజ్..........



నెల్లూరు సిటీ. మే /11/**విజ్ఞాన్** : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజీ అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కి తెలుగు దేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ ఆర్..ఇంతియాజ్ తన మిత్రబృందంతో కలసి అజీజ్ కు జన్మదిన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలియజేసి శాలువాల తో సన్మానించిపుష్ప గుచ్చాని అందజేశారు..

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత మహానాడు నిర్వహించే అవకాశం నెల్లూరుకు దక్కడం ఇదే ప్రథమం.

తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా మహానాడులో భాగస్వాములు కావాలి, మహానాడును విజయవంతం చెయ్యాలి.

-బీద రవిచంద్ర, శాసన మండలి సభ్యులు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు.



నెల్లూరు...మే /11/(విజ్ఞాన్ ప్రతినిధి ): కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మంకు సంబంధించిన పనులను(భూమి చదును, రోలింగ్, జంగిల్ క్లియరెన్స్) మునిసిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ, సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, శాసనమండలి సభ్యులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పరసా రత్నం, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రాజా నాయుడు, చెముకుల చైతన్య,కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, పొత్తురు శైలజ పరిశీలించారు. ఈ సందర్భం గా బీద మాట్లాడుతూ... మహానాడు విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై మంత్రి నారాయణ, సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, టీడీపీ నేతలతో సమీక్షించడం జరిగింది, మే 27,28 తేదీలలో జరగనున్న ప్రతినిధుల సభ, 29 న బహిరంగ సభకు అవసరమైన వసతులు, భోజనాలు, పార్కింగ్, రవాణా ఏర్పాట్లపై చర్చించడం జరిగింది. మహానాడుకు వేలాదిగా తరలిరానున్న బస్సులను ఎలాంటి అసౌకర్యం లేకుండా సభాప్రాంగణంలోకి తేవడంపై పోలీసు శాఖతో చర్చించడం జరిగింది, ఈ నెల 13 న మహానాడు నిర్వహణ కమిటీలతో చర్చించి, రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకత్వాల సూచనలతో సంబంధిత బాధ్యతలను వారికి అప్పగిస్తాం. ప్రతినిధుల నమోదు, సభా ప్రాంగణం, వాలంటీర్స్, భోజనం, వసతి, సాంస్కృతిక విభా గం, ఫోటో ఎగ్జిబిషన్ తదితర కమిటీలకు తెలుగుదేశం పార్టీ నేతలు తగు సూచనలు చేయనున్నారు. జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం , సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు పర్యవేక్షణ, జిల్లా శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నేతల తోడ్పాటుతో మహానాడు ప్రాంగణం వేగంగా రూపు దిద్దుకుంటోంది...

## మేర యువ భారత్ ఆధ్వర్యంలో ఐటీ కళాశాలలో ఘనంగా 'నేషనల్ టెక్నాలజీ డే'




కోవూరు, నెల్లూరు (మే 11): నెల్లూరు జిల్లా కోవూరు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 'నేషనల్ టెక్నాలజీ డే' వేడుకలను మేర యువ భారత్ ఆధ్వర్యంలో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెల్లూరు తరపున ప్రతినిధి పి హరికృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీధర్ రెడ్డి , అధ్యాపకులు సుకుమార్ , సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా కళాశాల అధ్యాపకులు సుకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఐటీ రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకున్నప్పుడే వృత్తిపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన పేర్కొన్నారు.అనంతరం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిధి పి హరికృష్ణ ప్రసంగిస్తూ.. జాతీయ సాంకేతిక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ "నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీ అనేది ఒక ఆయుధం లాంటిది. యువత దీనిని కేవలం వినోదం కోసమే కాకుండా, దేశాభివృద్ధికి మరియు తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగించాలని . డిజిటల్ విప్లవం ద్వారా అందుబాటులోకి వచ్చిన కమ్యూనికేషన్ సాధనాలను వాడుకుని సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని . 'మేర యువ భారత్' వంటి వేదికల ద్వారా యువత తమలోని సృజనాత్మకతకు పదును పెట్టి, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయని, ప్రతి ఒక్కరూ సాంకేతికతపై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

## పదవ తరగతి టాపర్లకు జ్ఞాపికలు, నగదు బహుమతుల ప్రదానం చేసిన ఎమ్మెల్యే కాకర్ల..!

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన 63 మంది మెరిట్ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున ప్రోత్సాహకం..!**

**విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల కృషి అమోఘం : కాకర్ల సురేష్..!**

**నారా లోకేష్ విద్యా సంస్కరణల ఫలితమే ఉత్తమ ఫలితాలు : ఎమ్మెల్యే కాకర్ల..!**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభపై ఎమ్మెల్యే ప్రశంసలు..!**







**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 11న :** వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయములో నిర్వహించిన "పదవ తరగతి ఉత్తమ ప్రతిభావంతుల అభినందన మరియు ప్రతిభ ప్రోత్సాహక కార్యక్రమం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై, పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించి, ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానాలు సాధించిన ప్రతిభావంతులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.




ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు తీసుకొచ్చిన సంస్కరణలు, ఆధునిక విద్య విధానాలు మరియు విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల ఫలితంగానే ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం పట్టుదల, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో




ఉన్నత ఫలితాలను సాధించడం గర్వకారణమని అన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నాయకుల సహకారంతో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన నియోజకవర్గంలోని 63 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది. విద్యార్థుల కృషిని గుర్తించి వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల అంకితభావం, సమాజ సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే , వారు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారో అడిగి తెలుసుకొని, ప్రతి విద్యార్థి తన కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. పిల్లల ఆశయాలను అర్థం చేసుకొని, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని తెలియజేశారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిభ కలిగిన ప్రతి విద్యార్థికి తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## వివోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే కాకర్ల..!

మహిళా సాధికారతకు చంద్రబాబు కృషి మరువలేనిది : ఎమ్మెల్యే కాకర్ల సురేష్







**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 11న :** వింజమూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించిన ఉదయగిరి వెలుగు డిపార్ట్మెంట్ కు చెందిన వివోఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై, ఉదయగిరి సెక్టార్‌కు చెందిన 20 మంది వివోఏలకు స్వయంగా స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయం సమృద్ధి సాధించేలా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన మహనీయుడు చంద్రబాబు నాయుడు నని అన్నారు. గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగు నింపేందుకు, వారి కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వెలుగు డిపార్ట్మెంట్‌లో సేవలందిస్తున్న వివోఏలు గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు అండగా నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారికి స్మార్ట్ ఫోన్లను అందించడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగవంతం అవుతుందని, పనిలో పారదర్శకత పెరుగుతుందని, సమయపాలనతో పాటు పని ఒత్తిడి కూడా గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని గ్రామీణ మహిళలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ స్మార్ట్ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.అదేవిధంగా, నిరుపేద మహిళల సమస్యలను గుర్తించి వారికి తక్షణ సహాయం అందించడంలో వివోఏల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి మహిళకు చేరవేయడంలో ఈ డిజిటల్ సౌకర్యాలు ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం వివోఏలు తమ వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగరీత్యా ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు గ్రామస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను ఎమ్మెల్యే కి వివరించారు. ప్రతి సమస్యను ఓపికగా విన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , వాటి పరిష్కారానికి తాను కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. వివోఏల సంక్షేమం, మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం

వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**విజ్ఞాన్** నెల్లూరు, మే 11 : అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన్ రెడ్డి,జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగ శేఖర్, ఐటిడిఎ పీఓ శ్రీనివాసరావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, నెల్లూరు వారిచే జారీ.

## రెండేళ్లలో సోమశిల హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు అందించడమే లక్ష్యం

మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి

పల్లవోలు గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

గత పదేళ్లలో మర్రిపాడు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు పది రూపాయలు కూడా హై లెవెల్ కెనాల్ కోసం ఖర్చు చేయలేదని మంత్రి ఆనం వ్యాఖ్యహై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు చివరి భూములకు నీరందిస్తాం : మంత్రి ఆనం విజ్ఞాన్ దినపత్రిక ఆత్మకూరు రిపోర్టర్

మర్రిపాడు, మే 11 : సోమశిల హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేసి మర్రిపాడు మండలంలోని చివరి భూముల వరకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఉదయం మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయితీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హై లెవెల్ కెనాల్ రూపకల్పన తమ హయాంలోనే జరిగిందని, దానిని పూర్తి చేసేది కూడా తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం భూసేకరణ పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తమ సంకల్పమన్నారు. పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం తనకు మహాభాగ్యమని మంత్రి పేర్కొన్నారు. ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఆలయానికి ప్రతి నెల రూ.10 వేల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయాల పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రస్తుతం దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.మర్రిపాడు మండలంలో ఇప్పటివరకు 144 కుటుంబాలకు రూ.1.30 కోట్లకు పైగా సహాయం అందించామని, ఈరోజు ముగ్గురు లబ్ధిదారులకు రూ.2.47 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు.పల్లవోలు గ్రామ గిరిజన కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా అన్ని రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల ఆకాంక్షల మేరకు పాలన అందిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందచేత



**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ఉయ్యూరు :** పేదల వైద్యఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా ఆర్థికసాయం అందచేస్తూ చం ద్రబాబు అండగా నిలుస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 16 మందికి మం జూరైన రూ. 9.60లక్షల చెక్కులు లబ్దిదారులకు సోమవారం తన కార్యాలయంలో అందచేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, రాజులపాటి ఫణి, వీరశ్రీనివాసరావు, సయ్యద్ అజ్మతుల్లా, పల్యాల శ్రీనివాసరావు, బూరెల నరేశ్, పరిమి సలోమి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు





**భారీ గజమాలతో న త్కా ర ం లి వి జ్ఞా న్ దినపత్రిక టౌన్ రిపోర్టర్ :** నెల్లూరు నగరంలోని హరినాథపురం నివాసంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ నేతలతో పాటు పలువురు సన్నిహితులు అబ్దుల్ అజీజ్ నివాసానికి వచ్చి ఆయనకు పుష్పగుచ్చాలను అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు అభిమానులు తీసుకొచ్చిన భారీ కేకును అబ్దుల్ అజీజ్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నేతలు నన్నేసాహెబ్, జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, ఖాజావలి, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా జన్ని రమణయ్య పెంచలనాయుడు, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు

VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



# యోగాతో మానసిక పరమైన ఆరోగ్యం

(ఫొటో – సాత్విక్ యోగా శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్న నేషనల్ యోగాసనా, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, భారతస్వాభిమాన్ ట్రస్టు రాష్ట్ర కార్యదర్శి దుర్గారావు )



**విజ్ఞానం దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు :** మానసిక పరమైన ఆరోగ్యంతో పాటు సామాజిక పరమైన బాధ్యతకు యోగా ఎంతగానో ఉపయోగ పడుతుందని నేషనల్ యోగాసన, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్ర దేశ్ గౌరవ అధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ అన్నారు. ఉయ్యూరు శివాలయం రోడ్డులో సాత్విక్ యోగా శిక్షణ కేంద్రంను సోమవారం ఆయన ప్రారంభించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, మానసిక ప్రశాంతత, ఉల్లాసానికి యోగా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా దేశాభివృద్ధి సాధ్య మవుతుందన్నారు. యోగాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తు న్నాయన్నారు. రాష్ట్రంలో 30 రోజుల పాటు రాష్ట్రప్రభుత్వం యోగా కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో యోగాను ఒలింపిక్స్ క్రీడల్లో పెట్టే అవకాశముందని అప్పుడు మనందరి కృషితో యోగాలో పతకాలు సాదించవచ్చన్నారు. యోగా ఉపయోగాలు భా రత్ స్వాభిమాన్ ట్రస్టు రాష్ట్ర కార్యదర్శి దుర్గారావు వివరించారు. కుటుంబరాజు, యోగా గురువు కృష్ణ, పలువురు యోగా శిక్షకులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు :** వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్, పవర్ టిల్లర్, ఇతర పనిముట్లు ప్రభుత్వం అందచేస్తున్నట్టు మం డల వ్యవసాయ అధికారి బి నిస్సీగ్రేస్ తెలిపారు. 2025-26 సంవత్సరానినికి వ్యవసాయశాఖ ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలు సరఫరాచేయడానికి దరఖాస్తులు ఈనెల 19 వరకు ఆహ్వానిస్తుందని, భూమికలిగిన రైతులు, ఆర్ఓఎస్ఆర్ రైతులు అర్హులుగా పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలలో కనీసం 3 సీజన్లు ఈ- పంట నమో దుచేసి ఉండాలని, 2024- 2025 లో రాయితీ పొందిన వారు అనర్హులని, కుటుంబంలో ఒకరికి మాత్రమూ అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తికల అర్హులైన రైతులు ఈనెల 19 లోగా నేరుగా ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా లేదా దగ్గరలోని రైతుసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలి




**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు :** కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్కోడ్లు వెంటనే రద్దుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బి రాజేశ్ అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం సీఐ టీయూ ఆధ్వర్యంలో స్థానిక ఉయ్యాల స్తంబాల సెంటర్లో కార్మికులతో కలిసి ప్రదర్శ నిర్వహించారు. ఈసందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ, కార్మికులు ఐక్యతతో సాధించుకున్న 44 చట్టాలు, కార్మికుల హక్కులు కేంద్రప్రభుత్వం నిరంకుశత్వంగా రద్దుచేసి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి తీసుకువచ్చిందని ఆరోపించారు. కార్మికులపట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వైఖరి మార్చు కోవాలన్నారు. రద్దుచేసిన 44 చట్టాలు పునఃప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. సీఐటీయూ నాయకులు బాజీప్రసాద్, రమేశ్, షరీఫ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సీఎం చంద్రబాబు కు

ఘనస్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించి, కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సీఎం ఈ పర్యటనను చేపట్టారు. న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొననున్నారు. దేశ ఆర్థిక ప్రగతి, పారిశ్రామికాభివృద్ధిపై ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక దిగ్గజాలతో ఆయన చర్చలు జరపనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదలపై పలువురు కేంద్ర మంత్రులతో సీఎం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి వెంట పలువురు ఎంపి లు , పార్టీ ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎడ్ల పందేలు...

సత్తా చాటిన ఒంగోలు జాతి గిత్తలు...

పోతినేని శ్రీనివాసరావు పి ఎస్ ఆర్ చే బహుమతులు ప్రధానం...





**మద్దిపాడు మండలం మే 11 విజ్ఞాన్ దినపత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లబాడు దొడ్డవరం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవం మరియు శ్రీ" శే" మల్లిపెద్ది రామకృష్ణ జ్ఞాపకార్థం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభారాజముల బల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి, ముఖ్య అతిథులుగా, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్.విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యులు మరియు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మండవ మురళి కృష్ణ , సంతనూతలపాడు నియోజకవర్గం యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు పి.ఎస్.ఆర్, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ స్థాయిలో ఒంగోలు జాతి గిత్తలు బల ప్రదర్శన ఇస్తున్నాయని , ఒంగోలు జాతి ఎడ్లతో ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని కనుమరుగైపోతున్న సంప్రదాయాలు పోటీలు నేటి తరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. అనంతరం పోటీలో విజేతలైన ఎడ్ల యజమానులకు, పోతినేని శ్రీనివాసరావు పి ఎస్ ఆర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడక స్వాములు, మండవ జయంతి బాబు, వడ్డంపూడి శ్రీనివాసరావు, రాజా, విజయరాజ్, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తాం -- జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల,

జిల్లాలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును మంచిగా పరిశీలించి, పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల, సంబంధిత అధికారులను ఆదేశించారు.



**నెల్లూరు సిటీ.. మే. 11/(విజ్ఞాన్ ప్రతి నిధి ).. :** జిల్లా పోలీసు కార్యాలయంలోసోమవారం జిల్లా ఎస్పిఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీ జె ఆర్ యస్ కార్యక్రమంలో మొత్తం 158 ఫిర్యాదులు స్వీకరించారు జిల్లా ఎస్పి, ఈ సందర్భంగా ముఖ్య ఆదేశాలను జారీ చేశారు ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని తెలిపారు.- ప్రజలతో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్ట ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అందిన ముఖ్య ఫిర్యాదులు: .కావలి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది, తన కుమారునికి రైల్వే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి సికింద్రాబాద్కు చెందిన ప్రశాంత్ కుమార్ రూ.6 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని ఫిర్యాదు చేస్తూ, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మహిళ, 13.04.2026న తన నివాసంలో జరిగిన దొంగతనంలో నగదు, బంగారం, వెండి వస్తువులు అపహరించబడినట్లు తెలిపారు. ఈ ఘటనపై గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైందని, దర్యాప్తు వేగవంతం చేసి



చోరీ సొత్తును రికవరీ చేయాలని కోరారు. బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వృద్ధుడు, తన భార్యతో కలిసి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నామని, ఇటీవల తనకు చూపు మందగించిందని తెలిపారు. తమ కుమారులు తమను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని వినతి అందజేశారు. కలిగిరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది, హైదరాబాద్కు చెందిన ఆకాటి దేవేంద్ర రెడ్డి యూకే వర్కింగ్ వీసా ఇప్పిస్తానని చెప్పి రూ.22 లక్షలు తీ సుకుని మోసం చేశాడని ఆరోపిస్తూ, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. కావలి టూ టౌన్ పీ యస్ పరిధికి చెందిన మహిళ, తన భర్త మానసికంగా మరియు శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, పిల్లలను తనకు దూరం చేసి ఇంటి నుంచి పంపివేశాడని ఫిర్యాదు చేస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా డీస్పీ సత్యనారాయణ,మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు , కంట్రోల్ రూమ్ సీఐ భక్తవత్సల్ రెడ్డి యస్ బీ 2.సీఐ శ్రీనివాస రెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్ డి ఎ అభ్యర్థుల గెలుపునకు సిద్ధం కావాలి...



**ఒంగోలు మే 11 విజ్ఞాన్ దినపత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఉమ్మడి ప్రకాశం,నెల్లూరు జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయం ప్రధాన ధ్యేయంగా జన సైనికులు పాటు పడాలి మాజీమంత్రి ఉమ్మడి ప్రకాశం నెల్లూరు జిల్లాల స్థానిక సంస్థల డిలీమిటేషన్ కమిటీ రాయలసీమ,ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థానిక సంస్థల డిలిమిటేషన్ కమిటీ సభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి జనసైనికులకు స్పష్టం చేశారు. సోమవారం ఒంగోలు సౌత్ బై పాస్ రోడ్డు సమీపం లోని బాలాజీ తిరుపతి రావు కళ్యాణ మండపం లో జనసేన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాలలో పని చేస్తున్నానని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి. ఏడు సార్లు పోటీ చేస్తే ఐదు సార్లు గెలవడం జరిగిందని మంత్రిగా పనిచేశానని రెండుసార్లు సామాజిక సమీకరణాల ప్రభావంతో ఓటమి చవిచూడటం జరిగిందని జన సైనికులకు తన రాజకీయ ప్రస్థానం గురించి చెప్పారు. జన సైనికుడు, జనసేన రాష్ట్ర అధ్యక్షుడు కొణిదల పవన్ కల్యాణ్ తనను గుర్తించి జనసేన లో క్రియాశీల నాయకుడిగా



సేవలు అందించే అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం లో వికసిత భారత్, వికసిత ఆంధ్ర ప్రదేశ్, బంగారు ఆంధ్ర గా తీర్చిదిద్దేందుకు కనసేన ఎన్ డి ఎ కూటమి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పార్టీ పటిష్ఠం కోసం జిల్లా లో ప్రతి జన సైనికుడు అవిశ్రాంతంగా పని చెయ్యాలని బాలినేని పిలుపు ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కూటమి పార్టీలు తీసుకున్న నిర్ణయాలను, ఆదేశాలను కార్యాచరణ ను చిత్త శుద్ధితో అమలు చేయడం ప్రతి కార్యకర్త నాయకుడి బాధ్యత అని గుర్తు చేశారు. రిజర్వేషన్ లు ఖరారు తర్వాత కూటమి నిర్ణయం మేరకు పని చేయాలని ఎక్కడయినా కూటమి మిత్ర పక్షాల వైపు నుండి వ్యతిరేకత, ప్రతిఘటన ఎదురైతే దాన్ని కూటమి అధినాయకత్వం దృష్టిలో పెట్టి పరిష్కరించుకునేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని జన సైనికుల కి బాలినేని హామి ఇచ్చారు. ఏది ఏమైనా జన సైనికులు కూటమి పార్టీ ల నిర్ణయాలను అమలు చెయ్యాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏపి టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయ్ కుమార్,వివిధ జిల్లాల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిన్న బజారు పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్........




నెల్లూరు సిటీ.. మే/11( విజ్ఞాన్ ప్రతినిధి )...... చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కా ర్య క లా పా ల ని య ం ం త్ర ణ లో భాగంగా సోమవారం సా య ం ం త్ర ం నగరంలోని చాకలి వీధిలో చిన్న బజారు పోలీస్ స్టేషన్ ఇన్చార్జి సీఐ సోమయ్య,



ఎస్సైలు మహబూబ్ బాషా, అబ్దుల్ రజాక్ అయ్యప్ప, కిషోర్ లు కాటన్ సెర్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని కొన్ని ద్విచక్ర వాహనాలను గుర్తించి విచారణ చేశారు... ఈ ఈ సందర్భంగా ఇన్చార్జి సీఐ సోమయ్య మాట్లాడుతూ నగరంలో ఎప్పటికప్పుడు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రిస్తున్నట్లు తెలిపారు.. అలాగే వాహనాలు నడిపేటప్పుడు సరైన పత్రాలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు... యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగు సూచనలు చేసి యువతను పెడదోవ పట్టకుండా చూసుకోవాలన్నారు...

# మోదీ ఇచ్చింది నాట్ జస్ట్ స్టేట్మెంట్! వార్కు ముందు సైరెన్!




మార్నింగ్ అరౌండ్ 9.30కి న్యూస్ యాప్స్ నుంచి ఓ నోటిఫికేషన్ చూసుంటారు. స్టాక్ మార్కెట్లో మరో బ్లాక్ మండే అని. ఈ ట్రంప్ గానీ మళ్లీ ఏదైనా చేసుంటారా అని ఓపెన్ చేస్తే.. అందులో ప్రధాని మోదీ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా ఇచ్చిన ఓ స్టేట్మెంట్ కనిపించి ఉంటుంది. అదో పార్టీ మీటింగ్ అనే భావించారు గానీ.. వార్కు ముందు సైరన్ అని అప్పుడనుకోలేదు. స్టాక్ మార్కెట్లో బ్లడ్ బాత్ చూడగానే అర్థమైంది అందరికి. మోదీ ఇచ్చింది స్టేట్మెంట్ కాదు అదొక వార్నింగ్ సిగ్నల్ అని. పొలిటికల్గా, ఒక పొలిటీషియన్గా నరేంద్ర మోదీ ఎంత అగ్రెసివ్గానైనా మాట్లాడొచ్చు. కాని, దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన మ్యాటర్ అయితే మాత్రం.. ప్రతి అక్షరాన్ని, ప్రతి పొల్లును కొలతకొలిచినట్టు మరీ మాట్లాడతారు. అంతా సుభిక్షం, అంతా ప్రశాంతం అనాల్సిన మూమెంట్లో... 'జాగ్రత్తగా ఉండండి' అని అన్నారంటే, కచ్చితంగా 'దేశం క్లిష్ట పరిస్థితి'లో ఉందనే అర్థం. భయపెట్టాలని కాదు గానీ.. దేశ ప్రజలను ముందస్తుగా ప్రిపేర్ చేస్తున్నట్టు కనిపిస్తోంది ఆ మాటల్లో. 'ఇప్పుడు చెప్పే 9 పొదుపు సూత్రాలు పాటిస్తే ఆల్ ఈజ్ వెల్.. లేదంటే ప్రమాదంలో పడతాం' అనే హెచ్చరిక చేశారు. ఇంకో విషయం.. మిడిల్ క్లాస్, ఏది కొనాలన్నా జేబులు తడుముకునే సెక్షన్ ఉంది చూశారూ.. వాళ్లకో ఇన్డైరెక్ట్గా వార్నింగ్. ముందున్నది గడ్డుకాలం. ధరలు పెరగొచ్చు. కొనే శక్తి ఉన్నా దొరక్కపోవచ్చు. సేవింగ్స్ మొత్తం ఖర్చైపోవచ్చు. ఏదైనా జరగొచ్చు. మోదీ మాటలను డీకోడ్ చేస్తే వచ్చే అర్థం ఇదే. ఇంతకీ.. ఏం జరగబోతోంది మున్ముందు? ఎందుకని ఆ 9 సూత్రాలు పాటించాలంటున్నారు? కంప్లీట్ డిటైల్స్...